# దొంతికుంట చెరువుపై 'సర్కారు' సంతకం..

**ఎఫ్‌టిఎల్, శిఖం భూముల్లో ప్లాట్ల దందా!**

**ఇరిగేషన్ శాఖ ల్యాండ్ కన్వర్షన్, పంచాయతీ పర్మిషన్లు ఎలా ఇచ్చారు**







అశ్వారావుపేట జూన్ 2 ప్రభాత సూర్యుడుచట్టాలను కాపాడాల్సిన వారే.. అక్రమార్కులకు ఎర్రవాసి పరిస్తే నిబంధనలను అమలు చేయాల్సిన అధికారులే.. లంచాల మత్తులో మునిగి చెరువులను అమ్ముకుంటే అశ్వారావుపేటలోని దొంతికుంట చెరువు విషయంలో సరిగ్గా ఇదే జరిగింది. ఇక్కడ చెరువు ఆక్రమణ అనేది రాత్రికి రాత్రే జరిగింది కాదు.. కొన్ని సంవత్సరాలుగా అధికారుల కళ్లెదుటే, వారి పూర్తి సహకారంతో సాగుతున్న ఒక వ్యవస్థీకృత నేరం పరిధిలో ప్లాట్ల దందా, చెరువు కట్టపై షాపింగ్ కాంప్లెక్స్‌లు, వీటన్నింటికీ ప్రభుత్వ శాఖలు ఇచ్చిన అక్రమ అనుమతులపై 'నిర్భయ వార్త' ప్రత్యేక కథనం!లక్షల రూపాయల ప్లాట్ల దందా.. ఎఫ్‌టిఎల్ కాస్తా రియల్ ఎస్టేట్ అడ్డా!దొంతికుంట చెరువుకు రక్షణగా ఉండాల్సిన శిఖం (రాష్ట్రఅఝఎ) భూమిని, ఫుల్ ట్యాంక్ లెవెల్ (ఖీూ) పరిధిని అక్రమార్కులు ముక్కలు ముక్కలుగా నరికేశారు. వందల ట్రాక్టర్ల మట్టితో చెరువును సమాధి చేసి.. అక్రమ లేఅవుట్లు వేశారు.కోట్లలో వ్యాపారం: నీరు నిల్వ ఉండాల్సిన చోట ప్లాట్లు గీసి, ఒక్కో ప్లాటును లక్షలాది రూపాయలకు అమాయక ప్రజలకు అంటగడుతూ కోట్ల రూపాయలు వెనకేసుకుంటున్నారు.చెరువుకు జైలు లాంటి 'ప్రహరీ గోడ': ఈ అక్రమ లేఅవుట్లను, కట్టడాలను కాపాడుకోవడానికి ఏకంగా చెరువుకు ఒక పక్కన ప్రహరీ గోడ నిర్మించారు. చెరువులోకి సహజంగా వచ్చే నీటి ప్రవాహాన్ని అడ్డుకుంటూ కట్టిన ఈ గోడ అక్రమార్కుల గుండెలపై కాదు.. అశ్వారావుపేట ప్రజల ప్రాణాలపై కట్టిన గోడ ఇది.అసలు రహస్యం ఇదే.. అధికారుల 'ల్యాండ్ కన్వర్షన్' మాయాజాలం!ఈ దొంతికుంట చెరువు ఆక్రమణల వెనుక కొన్ని సంవత్సరాలుగా రెవెన్యూ, ఇరిగేషన్ శాఖల పెద్దలు ఆడిన పెద్ద డ్రామా ఉంది.అసలు ఆ భూమి ఎఫ్‌టిఎల్ పరిధిలోకి వస్తుందా లేదా అనే నివేదిక ఇవ్వడంలో రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులు ఏళ్ల తరబడి ఎందుకు కాలయాపన చేశారుఇరిగేషన్ శాఖ అస్సలు ల్యాండ్ కన్వర్షన్ (వ్యవసాయ భూమిని వాణిజ్య/ నివాస భూమిగా మార్చడం) చేయడానికి వీల్లేని చెరువు శిఖం భూములకు ఇరిగేషన్ అధికారులు ఏ నిబంధనల ప్రకారం ల్యాండ్ కన్వర్షన్ ఆర్డర్లు ఇచ్చారు దీని వెనుక చేతులు మారిన ముడుపులు ఎన్ని పంచాయతీ అధికారులు ఏ నిబంధనలతో 'పర్మిషన్లు' ఇచ్చారుఈ అక్రమాల్లో మున్సిపాలిటీ/ పంచాయతీ అధికారుల పాత్ర మరీ దారుణం. చెరువు కట్ట పక్కనే, ఎఫ్‌టిఎల్ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా భారీ షాపింగ్ కాంప్లెక్స్‌లు వెలుస్తుంటే.. పంచాయతీ అధికారులు వీటికి భవన నిర్మాణ అనుమతులు (దీబఅశ్రీసఅఅస్త్ర ్రావతీ-ఎఅంంఅశీఅం) ఏ మొహం పెట్టుకుని ఇచ్చారు ఇరిగేషన్ శాఖ నుంచి చీూజ (చీశీ ూఎఎవఎ-అశీఅ జవతీఅటఅఫ్‌వ) లేకుండా ఈ వ్యాపార సముదాయాలకు పర్మిషన్లు ఎలా ఇచ్చారుఒకవేళ అనుమతులు లేకపోతే.. కళ్లెదుటే అంత పెద్ద షాపింగ్ కాంప్లెక్స్‌లు కడుతుంటే కనీసం నోటీసులు ఎందుకు ఇవ్వలేదు స్టాప్ వర్క్ ఆర్డర్ ఎందుకు జారీ చేయలేదుఈ పాపం.. ఈ ముంపు మీదే!కొన్ని సంవత్సరాలుగా గౌడ బజార్, మంగళ బజార్లో చెరువు ఫుల్ ట్యాంకులో నీరు చేరటంతో ఈ బజారులో ఇల్లు మునుగుతున్న అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ, అక్రమార్కుల దగ్గర మామూళ్లు నములుతూ చెరువును మింగేసిన రెవెన్యూ, ఇరిగేషన్, పంచాయతీ అధికారులారా.. రాబోయే రోజుల్లో భారీ వర్షాలు వస్తే గౌడు బజార్ లో ఇల్లులు మునిగిన సందర్భాలు అనేక సంవత్సరాల నుండి ఇండ్లు మునిగిపోవడం, అప్పుడు జరిగే ఆస్తి, నష్టాలకు మీరే బాధ్యత వహించాల్సి ఉంటుంది.జిల్లా కలెక్టర్ గారు, ఉన్నతాధికారులు తక్షణమే స్పందించాలి. గత కొన్నేళ్లుగా దొంతికుంట చెరువు భూములకు ల్యాండ్ కన్వర్షన్ ఇచ్చిన రెవెన్యూ అధికారులపై, అక్రమ భవన అనుమతులు ఇచ్చిన పంచాయతీ అధికారులపై తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. హైడ్రా (న్‌ణ=ూూూ) చట్టాల తరహాలోనే దొంతికుంట చెరువు ఎఫ్‌టిఎల్ పరిధిని రీ-సర్వే చేసి, అక్కడ కట్టిన షాపింగ్ కాంప్లెక్స్‌లను, ఆక్రమణ ప్రహరీ గోడను జేసీబీలతో కూల్చివేసి చెరువును పూర్వ స్థితికి తీసుకురావాలి. అప్పటివరకు 'నిర్భయ వార్త' ఈ పోరాటాన్ని ఆపదు!

## జర్నలిస్టు సమస్యలపై జిల్లా అధికారులకు వినతిపత్రం అందజేసినUWJ (IJU) నాయకులు...

భద్రాచలం జూన్ 01ప్రభాత సూర్యుడుభద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలో వివిధ పత్రికలు చానల్స్ లో పనిచేస్తున్న జర్నలిస్టులకు1. అర్హులైన ప్రతి జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డు మంజూరు చేయాలి.2. ప్రతి






జర్నలిస్టులకు ఇండ్ల స్థలం, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని3. జర్నలిస్టులందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలి4. జర్నలిస్టు పిల్లలకు ప్రైవేటు పాఠశాలలో, కళాశాలలో 50% ఫీజు రాయితీ5. జర్నలిస్టు కుటుంబాలకు ప్రైవేటు వైద్యశాలలో రాయితీతో కూడిన వైద్య సౌకర్యం అందించాలి.6. అక్రిడేషన్ కలిగిన జర్నలిస్టులకు రైల్వే పాస్ పునరుద్ధరించాలి7. జర్నలిస్టు వాహనాలకు పోలీస్ స్టిక్కర్ ఏర్పాటు చేయాలి.8. ప్రతి జర్నలిస్టులకు బీమా సౌకర్యం కల్పించాలి.ఈ కార్యక్రమంలో ఐజేయు జాతీయ కౌన్సిల్ సభ్యులు రమణారెడ్డి, భద్రాద్రి జిల్లా అధ్యక్షులు జె. వెంకటరత్నం, కార్యదర్శి జే. రమేష్, అయిబ జిల్లా సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కార్యాలయాలలో 13వ తెలంగాణ దినోత్సవాలు..



భద్రాచలం 01 జూన్ ప్రభాత సూర్యుడుభద్రాచలం రెవెన్యూ డివిజన్ పరిధిలో నివసిస్తున్న ప్రజలకు మరియు గిరిజన కుటుంబాలకు 13వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు భద్రాచలం సబ్ కలెక్టర్ మ్రినాలి శ్రేష్ట సోమవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.మారుమూల ప్రాంతాలలో రెవెన్యూ డివిజన్ పరిధిలో మండల రెవెన్యూ కార్యాలయాలలో పనిచేస్తున్న తాసిల్దార్లు, సబ్ కలెక్టర్ కార్యాలయం మరియు మండల రెవెన్యూ కార్యాలయలలో పనిచేయుచున్న సిబ్బంది అందరూ సంతోషంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరుపుకోవాలని ఆయన కోరుతూ ఒకసారి 13వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు.

## 13వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపిన ఐ టి డి ఎ ప్రాజెక్టు అధికారి రాహుల్.



భద్రాచలం 01 జూన్ప్రభాత సూర్యుడు.ఏజెన్సీ ఏరియాలలోని మండలాలు, గిరిజన గ్రామాలలో పనిచేయు చున్న ఉద్యోగులకు, ఉపాధ్యా యులకు, ఏజెన్సీ ఏరియా ఆదివాసి గిరిజన కుటుంబాలకు,విద్యార్థులకు, ఐటీడీఏ కార్యాలయంలోని యూనిట్ అధికారులకు, సిబ్బందికి, 13వ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి బి రాహుల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏజెన్సీ ఏరియాలలో పనిచేయుచున్న ఉద్యోగులు, గిరిజన ప్రజలు, విద్యార్థిని విద్యార్థులు అందరూ సంతోషంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో పాల్గొనాలని కోరుచూ అందరికీ మరి ఒకసారి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు ఆయన అన్నారు.

# గిరిజన దర్బారులో దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు..






భద్రాచలం 01 జూన్ ప్రభాత సూర్యుడు సుదూర ఆదివాసి గిరిజన గ్రామాల నుండి గిరిజన దర్బార్ లో దరఖాస్తులు చేసుకొన్న గిరిజనులకు అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందే విధంగా యూనిట్ అధికారులు కృషి చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ సంబంధిత అధికారులకు ఆదేశించారు.సోమవారం నాడు ఐటిడిఏ సమావేశ మందిరంలో వివిధ సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన గిరిజనుల నుండి ఆయన యూనిట్ అధికారుల సమక్షంలో అర్జీలు స్వీకరించి సంబంధిత అధికారులకు పంపుతూ వీలైనంత తొందరగా అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ప్రవేశ పెట్టే సంక్షేమ పథకాలు అందించడానికి కృషి చేయాలని ఆయన అన్నారు. ఈరోజు గిరిజనులు గిరిజన దర్బార్ లో సమర్పించిన అర్జీలలో పోడు భూముల పట్టాలలో పేర్లు మార్పు కొరకు, రైతుబంధు రుణాల కొరకు, వ్యక్తిగత సమస్యలు, భూ సమస్యలు మరియు గిరిజన గ్రామాలలో వ్యవసాయం చేసుకోవడానికి కరెంటు, బోరు, మోటారు కొరకు మరియు మారుమూల గిరిజన గ్రామాలలో మంచినీటి సౌకర్యం కల్పించుట కొరకు, నూతనంగా మత్స్యకార సొసైటీలు ఏర్పాటు చేసుకొనుట కొరకు, దీర్ఘకాలిక జబ్బులకు వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక సహాయం ఇప్పించుట కొరకు, స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి పెంపొందించుకోవడానికి శిక్షణలు ఇప్పించుట కొరకు, ఇతర ఆర్థిక ప్రయోజనాలు కల్పించుట కొరకు, కుటుంబాన్ని పోషించుకోవడానికి డైలీ వేజ్ వర్కర్ గా అవకాశం కల్పించడం కొరకు, గురుకుల పాఠశాలల్లో సీట్లు ఇప్పించుట కొరకు, సోలార్ ద్వారా విద్యుత్ సౌకర్యం కల్పించుట కొరకు, తమ పొలాలలో బోర్లు తవ్వించుకోవడానికి అనుమతి కొరకు, గిరిజనులు అర్జీలు సమర్పించారని ఆయన అన్నారు. గిరిజన దర్బార్ లో సమర్పించిన అర్జీలు అన్ని ఆన్లైన్ ద్వారా ప్రత్యేక రిజిస్టర్లో నమోదు చేసి అర్హులైన ప్రతి ఒక్కరికి విడతల వారీగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడానికి కృషి చేస్తామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఎస్ డి సి ఆనంద కుమార్, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, ఎఫ్ డి సి ఉదయ్ కుమార్, కొండరెడ్ల అధికారి గన్యా, ఏపీఓ పవర్ వేణు, ఏడిఎంహెచ్ఓ సైదులు, ఎల్ టి ఆర్ డి టి మనిధర్, డి ఎం జిసిసి సమ్మయ్య, మిషన్ భగీరథ ఏ ఈ ఈ నారాయణరావు, ఆర్ సి ఓ గురుకులం అరుణకుమారి, జేడీఎం హరికృష్ణ, ఏవో సున్నం రాంబాబు, మేనేజర్ ఆదినారాయణ, ఐసిడిఎస్ సూపర్వైజర్ అనసూయ, హౌసింగ్ ఏఈ హేమంత్ ఇతర శాఖల సిబ్బంది మబ్బు ప్రసాద్, నరేందర్, వెంకటేశ్వర్లు, సుప్పల్ తదితరులు పాల్గొన్నారు..

## ప్రజావాణి అర్జీల పరిష్కారంలో జాప్యం వద్దు: అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

**ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి**



మేడ్చల్ మల్కాజ్గిరి కలెక్టరేట్ ప్రభాత సూర్యుడు ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు వెంటనే పరిశీలించి, ఎలాంటి జాప్యం లేకుండా సత్వర పరిష్కారం అందించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డీఆర్ఓ మాలతి, అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డిలతో కలిసి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి మొత్తం 122 దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలు తమ సమస్యలకు పరిష్కారం లభిస్తుందనే విశ్వాసంతో ఎంతో వ్యయప్రయాసలకోర్చి ప్రభుత్వ కార్యాలయాలకు వస్తారని, ఆ నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత ప్రతి అధికారిపై ఉందని అన్నారు. ప్రజావాణిలో అందిన అర్జీలను ప్రాధాన్యతగా తీసుకుని వెంటనే పరిష్కరించాలని, పరిశీలన ప్రక్రియలో ఎలాంటి ఆలస్యం చోటుచేసుకోకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా, తిరస్కరించాల్సిన దరఖాస్తుల విషయంలో తిరస్కరణకు గల కారణాలను స్పష్టంగా, పూర్తి వివరాలతో అర్జీదారులకు తెలియజేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణిలో స్వీకరించిన ప్రతి దరఖాస్తుపై చేపట్టిన చర్యల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# శామీర్‌పేట్ ఎలివేటెడ్ కారిడార్ భూసేకరణకు రూ.157 కోట్ల పరిహార చెక్కుల పంపిణీ

**తూంకుంట రైతులకు చెక్కులు అందజేసిన జిల్లా కలెక్టర్ మను చౌదరి**



మేడ్చల్-మల్కాజిగిరి, కలెక్టరేట్ప్రభాత సూర్యుడు సికింద్రాబాద్ నుంచి శామీర్‌పేట్ వరకు ప్రతిపాదిత ఎలివేటెడ్ కారిడార్ (రాజీవ్ రహదారి) నిర్మాణానికి భూములు ఇచ్చిన తూంకుంట గ్రామ రైతులకు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి సోమవారం పరిహార చెక్కులను అందజేశారు.జిల్లా కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డితో కలిసి రైతులకు రూ.157 కోట్ల విలువైన పరిహార చెక్కులను పంపిణీ చేశారు. ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం కోసం తూంకుంట గ్రామ పరిధిలో సుమారు 24 ఎకరాల భూమిని సేకరిస్తుండగా, రెండో విడతలో 19,726.5 చదరపు గజాల స్థలాన్ని అప్పగించిన రైతులకు ఈ చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, భూసేకరణకు సంబంధించిన పరిహార పంపిణీ ప్రక్రియను దశలవారీగా కొనసాగిస్తున్నామని తెలిపారు. రెండో విడతలో అర్హులైన రైతులకు చెక్కులు అందజేయగా, మిగిలిన వారికి కూడా త్వరలోనే పరిహారం చెల్లిస్తామని పేర్కొన్నారు. ఇది నిరంతర ప్రక్రియ అని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని చెప్పారు. తమ భూములకు చదరపు గజానికి రూ.1 లక్ష చొప్పున పరిహారం నిర్ణయించడంలో కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకున్నారని రైతులు హర్షం వ్యక్తం చేశారు. భూసేకరణ ప్రక్రియలో పారదర్శకత పాటించడంతో పాటు పరిహారం త్వరితగతిన అందేలా కృషి చేసిన కలెక్టర్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా చెక్కుల పంపిణీ ప్రక్రియలో ప్రత్యేక శ్రద్ధ చూపిన ఎస్‌డీసీఎల్ అధికారి మాలతిని రైతులు శాలువాతో శాఖల అధికారులు, రెవెన్యూ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## వరదల సమయంలో ప్రజలను అప్రమత్తం చేయాలి... ఇన్చార్జి ఎంపీడీవో రవీంద్ర ప్రసాద్..



సింగరేణి జూన్ 01 ప్రభాత సూర్యుడుగత సంవత్సరం వర్షాకాలంలో 14 ప్రాంతాలలో నీరు రోడ్లపై, లో లెవెల్ బ్రిడ్జిలు ప్రవహించటం అండర్గ్రౌండ్ బ్రిడ్జి లు గుర్తించటం జరిగింది. అట్టి ప్రాంతాలలతో పాటు మిగతా ప్రాంతాలలో కూడా అప్రమత్తంగా ఉండాలని, రానున్న వర్షాకాలం సీజన్లో చెరువులు, లో లెవెల్ బ్రిడ్జిలు, వాగులు, పొంగి ప్రభవించే అవకాశం ఉండటంతో ఆ ప్రాంతంలో ప్రజలను అప్రమత్తంగా చేసి జాగ్రత్తలు పాటించాల్సిన బాధ్యత పశువులు వర్షంలో కాయడానికి వెళ్లకుండా చూడాలని, చేపలు పట్టుకొవటానికి ప్రజలు వెళ్లకుండా చూసే బాధ్యత గ్రామస్థాయి ఉద్యోగస్తులపై ఉందని ఎంపీఓ మల్లెల రవీంద్ర ప్రసాద్ , తహశీల్దార్ వెంకటేశ్వర్లు సూచించారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం వివిధ శాఖల ప్రభుత్వాధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పలు సూచనలు చేశారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత... జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్

### ప్లాస్టిక్ వినియోగం తగ్గించి, నీటి సంరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలి

ఖమ్మం, జూన్ 01 ప్రభాత సూర్యుడు



పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యతగా భావించి ప్రకృతి సంరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పిలుపునిచ్చారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిఎఫ్ఓ అనూజ్ అగర్వాల్,అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డితో కలిసి పులిగుండల ఎకో టూరిజం ప్రాజెక్టు, పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ వాడకం నివారణ పోస్టర్ లను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా జూన్ 1 నుంచి జూన్ 12 వరకు పర్యావరణ సంరక్షణ అంశంపై జిల్లా వ్యాప్తంగా వివిధ కార్యక్రమాలను నిర్వహించేందుకు కార్యాచరణ సిద్ధం చేసినట్లు తెలిపారు. పర్యావరణాన్ని కాపాడడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొంటూ, ప్రకృతిని సంరక్షిస్తేనే భవిష్యత్ తరాలకు మెరుగైన జీవన వాతావరణాన్ని అందించగలమన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని సాధ్యమైనంత వరకు తగ్గించుకోవాలని, పూర్తి స్థాయిలో నిరోధించేందుకు అందరూ సహకరించాలని సూచించారు. నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించాలని తెలిపారు. మొక్కలను కాపాడితేనే భవిష్యత్ తరాల జీవనం మెరుగ్గా ఉంటుందని, నేడు పర్యావరణ పరిరక్షణలో నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్ తరాలు మనల్ని క్షమించరని అన్నారు. జిల్లాలో పచ్చదనాన్ని పెంపొందించే దిశగా విస్తృతంగా మొక్కలు నాటి వాటి సంరక్షణకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని పేర్కొన్నారు. ఈ పోస్టర్ల ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి కార్యాలయ సిబ్బంది, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యంపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

### సీపీఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం డిమాండ్.




వైరా, జూన్ 1 ప్రభాత సూర్యుడుఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యం కారణంగా ఓ పసికందు వికలాంగుడిగా మారిన సంఘటన అత్యంత దారుణమని, ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం డిమాండ్ చేశారు. సోమవారం వైరా బోడేపూడి భవన్‌లో సీపీఐ(ఎం) డివిజన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, వైరా మండలం పుణ్యపురం గ్రామానికి చెందిన తలపాటి సూర్యకాంత్, రేణుక దంపతులకు జన్మించిన కవల పిల్లల్లో ఒక బాలుడికి ఆరోగ్య సమస్యలు ఉండటంతో మార్చి 4వ తేదీన ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స కోసం చేర్పించారని తెలిపారు. రక్తం ఎక్కించే సమయంలో కాన్యులా అమర్చిన ప్రాంతంలో వాపు వచ్చినప్పటికీ కుటుంబ సభ్యులు పలుమార్లు వైద్యులకు చెప్పినా పెద్ద సమస్య కాదని నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఆరోపించారు. వాపు తగ్గకపోవడం, చేయి నల్లగా మారడంతో మళ్లీ ప్రశ్నించగా ప్రైవేటులో స్కానింగ్ చేయించుకోవాలని సూచించడం వైద్యుల బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని అన్నారు. స్కానింగ్ నివేదికలో చేతి కణజాలం తీవ్రంగా దెబ్బతిన్నట్లు తేలడంతో హైదరాబాద్ నిలోఫర్ ఆసుపత్రికి తరలించగా, అక్కడి వైద్యులు చేయి పూర్తిగా దెబ్బతిన్నందున తొలగించడం తప్ప మార్గం లేదని చెప్పారని వివరించారు. దీంతో పసికందు జీవితాంతం వికలాంగుడిగా మారడం అత్యంత బాధాకరమని అన్నారు. ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం ఉన్నతస్థాయి విచారణ జరిపి నిజానిజాలు వెలికితీయాలని, వైద్యుల నిర్లక్ష్యం నిరూపితమైతే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే బాధిత కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.50 లక్షల నష్టపరిహారం ప్రకటించాలని, బాలుడికి జీవితాంతం ఉచిత వైద్య సేవలు, కృత్రిమ అవయవాల ఏర్పాటు, అవసరమైన పునరావాస సదుపాయాలు కల్పించాలని కోరారు. బాలుడి విద్యా బాధ్యతను కూడా ప్రభుత్వమే స్వీకరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వైద్యరంగంపై సరైన పర్యవేక్షణ నిర్వహించడంలో విఫలమవుతోందని, అందువల్లే ఇలాంటి నిర్లక్ష్య ఘటనలు చోటుచేసుకుంటున్నాయని భూక్యా వీరభద్రం విమర్శించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవల నాణ్యతపై నిరంతర పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకోవాలని, ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు సక్రమమైన విధానాన్ని ప్రభుత్వం అనుసరించాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేస్తుందని ఆయన తెలిపారు. ఈ మీడియా సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, సీపీఐ(ఎం) వైరా మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు, డివిజన్ కమిటీ సభ్యులు తోట నాగేశ్వరరావు, తుము సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి మండలం లో పర్యటించిన మాజీ ఎమ్మెల్యే కూతురు మనీషా.

సింగరేణి జూన్ 01 ప్రభాత సూర్యుడు .సింగరేణి మండలంలో విస్తృతంగా పర్యటించిన వైరా



నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్ గారి కుమార్తె బానోత్ మనీషా లక్ష్మి. భాగ్యనగర్ తండా లో కె . కె ట్రేడర్స్ అజ్మీరా కిరణ్ (ఫెర్టిలైజర్ షాప్) ని రిబ్బన్ కట్ చేసి మనీషా లక్ష్మి ప్రారంభిచారు. అనంతరం సింగరేణి మండలం మాజీ జడ్పీటీసీ వాంకోడొత్ జగన్ ఇంట్లో తేనీటి విందు లో మనీషా లక్ష్మి హాజరయ్యారు. సింగరేణి మండల బి ఆర్ ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి భాగ్యనగర్ తండా మాజీ సర్పంచ్ ఇస్లావత్ బన్సిలర్--సుజాత ఇంట్లో తేనీటి విందులో మనీషా లక్ష్మి పాల్గొన్నారు. కారేపల్లి లో ఉద్యమకారుడు పార్టీ నాయకుడు సోమశీధుల నాగరాజు కి ఆరోగ్యం పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. కారేపల్లి లో జిల్లా మైనారిటీ నాయకులు గౌసుద్దీన్ ఇంట్లో తేనీటి విందు లో మనీషా లక్ష్మి పాల్గొన్నారు. వారి వెంట సింగరేణి మండలం మాజీ జడ్పీటీసీ వాంకొడొత్ జగన్ నాయక్, రవీందర్,బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ బన్సీలాల్, సుజాత,గౌసుద్దీన్,మాజీ సర్పంచ్లు జర్పాల హచ్చు, మోహన్ ,జడల కళ్యాణ్, ధారావత్ వికాస్ బానోత్ రాజేష్,మణికొండ నాగేశ్వరరావు,తెలగొల్లా రామారావు,మురళి,పేర్ని వెంకటేశ్వర్లు,పొడుగు హరీష్,రమేష్,మూతి కోటేశ్వరరావు,అజ్మీరా రవి, వెంకట్,ఖలీల్ ఖాన్, సురేష్,వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాలు ఏకలవ్య మోడల్ స్కూల్ కి నిత్యవసర సరుకులు సరఫరా చేయడానికి టెండర్స్..

### ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్.



భద్రాచలం 01 జూన్ నిప్రభాత సూర్యుడు 2026-27 విద్యా సంవత్సరానికి గాను భద్రాద్రి కొత్తగూడెం ఖమ్మం జిల్లాల యందు గల 32 గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాలు ఏకలవ్య మోడల్ గురుకుల విద్యాలయాలకు అవసరమైన కూరగాయలు, పండ్లు, స్కిన్ లెస్ చికెన్, మటన్, స్వీపింగ్ శానిటేషన్ కేటరింగ్ సర్వీస్ కొరకు మ్యాన్ పవర్ సరఫరా చేయుటకు ఆసక్తి గల సంబంధిత వ్యాపారంలో అనుభవం గల టెండర్ దారులనుండి సీల్డ్ టెండర్లు మండలాల వారిగా అలాగానే స్వీపింగ ఉ శానిటేషన్ సర్వీస్ మరియు కేటరింగ్ సర్వీస్ కొరకు విద్యాలయాల వారీగా కోరుతున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. టెండర్ షెడ్యూల్ నియమ నిబంధనలు తదితర వివరములు మరియు షెడ్యూల్ ఒక్కింటికి రూ.2000/-(రెండు వేల రూపాయిలు మాత్రమే) ప్రాంతీయ సమన్వయ అధికారి (=వస్త్రఅశీఖ్రీ జశీశీతీ.ఎఅఫ్‌శీతీ, ఖమ్మంఎమ్లఎ) వారి పేరున ణణ (రాదీ× బ్యాంక్) ద్వారా తేది. 02- 06-2026 ఉదయం 10.30 గంటల నుండి తేది. 05-06-2026 సాయంత్రం 5.00 గంటల వరకు కార్యాలయ పనిదినాలలో టెండర్ షెడ్యూల్ ఐటిడిఏలోని ప్రాంతీయ సమన్వయాధికారి (గురుకులం) కార్యాలయం, భద్రాచలం వారి నుండి పొందవచ్చునని, షెడ్యూల్ తేదీ తదుపరి వచ్చు టెండర్ పారములు స్వీకరించబడవని ఆయన అన్నారు. ధారావతు సొమ్ము వివరములు 1)కూరగాయలు రూ-40, 000/-2) పండ్లు రూ-25, 000/- 3) చికెన్(స్కిన్ లెస్) రూ-40, 000/-4) మటన్ రూ-40, 000/-5) క్యాటరింగ్ సేవలు రూ-50, 000/-6) స్లీపింగ్ అండ్ శానిటేషన్ సేవలు రూ-35000/- టెండర్ పొందిన టెండర్ దారుడు టెండర్ షెడ్యూల్ లో నిర్ణయించిన నిర్ణయించిన హామీ ధరావత్తు చెల్లించి ఆర్డర్ పొందవలెనని ఆయన అన్నారు. పాన్ కార్డు టిన్ కార్డు నెంబర్లు, బ్యాంకు ఖాతా కలిగి భద్రాద్రి కొత్తగూడెం ఖమ్మం జిల్లాకు చెందిన వారు మాత్రమే టెండర్ లో పాల్గొనవలెనని ఆయన అన్నారు. ఆసక్తి గల టెండరు దారులు ఒక్కొక్క ఐటమ్ ను పాఠశాల హాస్టల్ కు డోర్ డెలివరీ పద్ధతిపై సరఫరా చేయుటకు పైన పేర్కొన్న ఐటమ్స్ కు వేర్వేరుగా రేటును టెండర్ షెడ్యూల్ నందు నమోదు చేసి సీల్డ్ కవరును శ్రీయుత, ప్రాజెక్టు అధికారి, ఐటిడిఏ, భద్రాచలం తేది. 05-06-2026 సాయంత్రం 5.00 గంటల లోపు టెండర్ బాక్స్ నందు వేయవలెను. ప్రాజెక్టు అధికారి హాజరైన టెండర్ దారుల సమక్షంలో తేది. 06-06-2026 ఉదయం 11 గంటలకు సీల్డ్ టెండర్ లను తెరచి తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని, ప్రాజెక్ట్ అధికారి సంతృప్తి చెందని యెడల పర్చేజ్ కమిటీ సమావేశాన్ని వాయిదా వేయుటకు లేదా రద్దు చేయుటకు పూర్తి అధికారము కలదు. వివరములకై 9441507744 నెంబర్ ద్వారా సంప్రదించవచ్చును. గమనిక: SC, ST టెండర్ దారులకు జువీణ నందు 40% రాయితీ ఇవ్వబడునని..

# పాఠ్యపుస్తక రచన కమిటీ లోకి ఎన్నికైన అధ్యాపకులకు సన్మానం.

సింగరేణి జూన్ 1 ప్రభాత సూర్యుడుకారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ బోర్డు పాఠ్య పుస్తకా రచనా కమిటీలోకి తీసుకొనబడిన చరిత్ర అధ్యాపకులు తమ్మిశెట్టి శ్రీనివాస్ ని,మెకానికల్ ఇంజనీరింగ్ ఒకేషనల్ అధ్యాపకులు దుర్గాప్రసాద్ ని కళాశాల ప్రధానాచార్యులు నోముల విజయ కుమారి, అధ్యాపకులు సోమవారం కళాశాలలో సన్మానించారు.



ఈ సందర్భంగా ప్రధానాచార్యులు మాట్లాడుతూ పాఠ్య పుస్తక రచన సరళ భాషలో ఉండాలని , విద్యార్థులకు చదువుపై ఆసక్తి పెరిగేలా ప్రేరణ కలిగించాలని సూచన చేశారు. ఇదే సందర్భంలో కళాశాలలో సీనియర్ అసిస్టెంట్ గా పదోన్నతి పై వచ్చిన నరేష్ కి కళాశాలకు స్వాగతం పలికి సన్మానించారు.

# ఇందిరమ్మ ఇండ్లు గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు..

దుమ్ముగూడెం జూన్ 01 ప్రభాత సూర్యుడుదుమ్ముగూడెం మండలంలో నరసాపురం, లచ్చిగూడెం, లక్ష్మీనగరం, నారాయణరావుపేట గ్రామాలలో 12 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకొని, గృహప్రవేశ కార్యక్రమాలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు..మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఇందిరమ్మ ఇండ్లు పథకం ద్వారా నిరుపేద ప్రజలు ఇల్లు నిర్మించుకొని గృహప్రవేశానికి విచ్చేసిన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు కి అభినందనలు తెలియజేసి, ఎమ్మెల్యే చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ని లబ్ధిదారుల కుటుంబ సభ్యులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, యూత్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు..



# అప్రమత్తతతో రూ.20 లక్షల గంజాయి పట్టివేత

### అనుమానాస్పద లగేజీపై సమాచారం ఇచ్చిన బస్ కండక్టర్‌కు డీసీపీ రితిరాజ్ సత్కారం





సైబరాబాద్ కమిషనరేట్, ప్రభాత సూర్యుడు ప్రజల సహకారంతో నేరాల నియంత్రణ మరింత సమర్థవంతంగా సాధ్యమవుతుందనే విషయాన్ని మరోసారి రుజువు చేస్తూ, మియాపూర్‌లో ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్ కండక్టర్ అప్రమత్తతతో భారీ మొత్తంలో గంజాయి పట్టుబడింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మే 30వ తేదీ రాత్రి సుమారు 8 గంటల సమయంలో హైదరాబాద్‌లోని మియాపూర్ మెట్రో స్టేషన్ సమీపంలో ఆరుగురు వ్యక్తులు తాము ఔరంగాబాద్‌కు వెళ్తున్నట్లు చెబుతూ, షిర్డీకి బయలుదేరనున్న ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో లగేజీ బ్యాగ్‌ను ఎక్కించేందుకు ప్రయత్నించారు. అయితే ఆ బ్యాగ్‌పై అనుమానం వచ్చిన బస్సు కండక్టర్ శ్రీకాంత్, అందులో ఏమి ఉన్నదని వారిని ప్రశ్నించగా వారు సరైన సమాధానం ఇవ్వకుండా అక్కడి నుంచి పరారయ్యారు. దీంతో అప్రమత్తమైన శ్రీకాంత్ వెంటనే ఆ లగేజీ బ్యాగ్‌ను మియాపూర్ పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి బ్యాగ్‌ను పరిశీలించగా, అందులో సుమారు 18 కిలోల గంజాయి ఉన్నట్లు గుర్తించారు. స్వాధీనం చేసుకున్న గంజాయి మార్కెట్ విలువ సుమారు రూ.20 లక్షలు ఉంటుందని అంచనా వేశారు. ఈ ఘటనపై మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. గంజాయి రవాణాకు పాల్పడిన పరారీలో ఉన్న ఆరుగురు వ్యక్తులను గుర్తించి అరెస్ట్ చేసేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సమాజ భద్రత పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించి భారీ మొత్తంలో గంజాయి పట్టుబడేందుకు సహకరించిన బస్ కండక్టర్ శ్రీకాంత్‌ను రితిరాజ్ ప్రత్యేకంగా సత్కరించారు. శాలువాతో ఘనంగా సన్మానించి నగదు ప్రోత్సాహకాన్ని అందజేసి అభినందించారు. ప్రజలు తమ పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు లేదా కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని డీసీపీ రితిరాజ్ సూచించారు. ప్రజల అప్రమత్తత, పోలీసుల సమన్వయంతోనే నేరాల నియంత్రణలో మెరుగైన ఫలితాలు సాధించగలమని ఆమె పేర్కొన్నారు.





## బాలయ్య.. యువ దర్శకులకే ఎందుకీ ఛాన్సులు?



నందమూరి బాలకృష్ణ ఇప్పుడు కొత్త ప్లాన్ తో ముందుకు సాగుతున్నట్లు కనిపిస్తున్నారు. వరుస విజయాలతో ఫామ్ లో ఉన్న సమయంలో చాలామంది స్టార్ హీరోలు సేఫ్ జోన్ లోనే ఉండేందుకు ఆసక్తి చూపుతారు. నందమూరి బాలకృష్ణ ఇప్పుడు కొత్త ప్లాన్ తో ముందుకు సాగుతున్నట్లు కనిపిస్తున్నారు. వరుస విజయాలతో ఫామ్ లో ఉన్న సమయంలో చాలామంది స్టార్ హీరోలు సేఫ్ జోన్ లోనే ఉండేందుకు ఆసక్తి చూపుతారు. కానీ బాలయ్య మాత్రం అందుకు భిన్నంగా యువ దర్శకులకు ఇంపార్టెన్స్ ఇస్తూ కొత్త తరహా సినిమాలపై ఫోకస్ పెడుతున్నారు. ప్రస్తుత ప్రేక్షకుల టేస్ట్ కు తగ్గట్లు విభిన్న కథలు, కొత్త ఆలోచనలతో ప్రేక్షకుల ముందుకు రావాలనే ఉద్దేశంతో ఆయన ఆ నిర్ణయం తీసుకున్నట్లు చర్చ జరుగుతోంది. గత కొన్నేళ్లుగా బాలకృష్ణ కెరీర్ మంచి ఊపులో ఉంది. అఖండ, వీర సింహారెడ్డి, భగవంత్ కేసరి వంటి చిత్రాలు బాక్సాఫీస్ వద్ద మంచి విజయాలు సాధించాయి. అయితే ఇప్పుడు ఒకే తరహా కథలు సెలెక్ట్ చేయకుండా కొత్తదనానికి ఇంపార్టెన్స్ ఇవ్వడం విశేషంగా మారింది. తన ఇమేజ్ ను కాపాడుకుంటూనే కొత్త తరహా కథలతో ప్రేక్షకులను ఆకట్టుకోవాలని బాలయ్య భావిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆయన గోపీచంద్ మలినేనితో భారీ చిత్రాన్ని చేస్తున్నారు. వీరసింహారెడ్డితో హిట్ ఇచ్చిన దర్శకుడితోనే మరోసారి వర్క్ చేస్తూ సక్సెస్ ఫుల్ కాంబోను కంటిన్యూ చేస్తున్నారు. అదే సమయంలో ఫ్యూచర్ ప్రాజెక్టుల విషయంలో మాత్రం కొత్త దర్శకుల ఆలోచనలను కూడా పరిశీలిస్తున్నట్లు సమాచారం. ప్రస్తుత ప్రేక్షకుల అభిరుచికి తగ్గట్టుగా తన సెలెక్షన్ లో మార్పులు చేస్తున్నారనే చర్చ జోరుగా సాగుతోంది.

ఇప్పటికే తన రైటింగ్ స్కిల్, వినూత్న కథలతో గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు వివేక్ ఆత్రేయ బాలకృష్ణకు కథ చెప్పినట్లు ప్రచారం జరిగింది. అలాగే దర్శకుడు విజయ్ కనకమేడల కూడా తన కథను వినిపించినట్లు వార్తలు వచ్చాయి. ఆ రెండు ప్రాజెక్టులు నిలిచిపోయాయని టాక్ వచ్చినప్పటికీ..

ఇప్పుడు వివేక్ ఆత్రేయతో సినిమా మళ్లీ ముందుకు సాగే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. అదే సమయంలో గుడ్ బ్యాడ్ అగ్లీ చిత్రంతో మంచి గుర్తింపు తెచ్చుకున్న దర్శకుడు అధిక్ రవిచంద్రన్ కూడా బాలకృష్ణకు ఓ కథ వినిపించినట్లు ఇప్పుడు ప్రచారం జరుగుతోంది. ఆ స్టోరీ బాలయ్యకు బాగా నచ్చిందట. త్వరలోనే అఫీషియల్ అనౌన్స్మెంట్ రానుందని తెలుస్తోంది. దీంతో ఇప్పుడు యువ దర్శకులపై బాలయ్య ఆసక్తి చూపడానికి ప్రధాన కారణం ప్రేక్షకుల అభిరుచుల్లో వచ్చిన మార్పులేనని మూవీ ఎక్స్పర్ట్స్ భావిస్తున్నారు. ప్రస్తుతం ప్రేక్షకులు కొత్త కథలు, విభిన్న పాత్రలను ఎక్కువగా ఆదరిస్తున్నారు. యువ దర్శకులు కూడా అలాంటి ఫ్రెష్ ఐడియాస్ తో ముందుకు వస్తుండటంతో స్టార్ హీరోలు వారి వైపు మొగ్గు చూపుతున్నారు.

## కొడుకుతో మెగా హీరో ముచ్చట్లు!




సినీ సెలబ్రిటీలు సినిమా షూటింగ్ ల నుండి ఇతర పనుల నుండి కాస్త విరామం దొరికితే చాలు ఫ్యామిలీతో కలిసి వెకేషన్ వెళ్లడానికి ఆసక్తి చూపిస్తారు. సినీ సెలబ్రిటీలు సినిమా షూటింగ్ ల నుండి ఇతర పనుల నుండి కాస్త విరామం దొరికితే చాలు ఫ్యామిలీతో కలిసి వెకేషన్ వెళ్లడానికి ఆసక్తి చూపిస్తారు. మరికొంతమంది ఇంట్లోనే తమ పిల్లలతో సమయాన్ని గడుపుతూ కాస్త మనశ్శాంతిని పొందుతూ ఉంటారు. ఈ క్రమంలోనే ఎంతోమంది హీరోలు, హీరోయిన్లు తమ ఫ్యామిలీతో గడిపిన మధుర క్షణాలను సోషల్ మీడియా వేదికగా అభిమానులతో పంచుకుంటూ వారిని కూడా ఖుషీ చేస్తున్నారు. ఈ క్రమంలోనే మెగా హీరో మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ కూడా తన కొడుకుతో ముచ్చట్లు పెట్టుకున్న సందర్భాన్ని ఫోటోల రూపంలో క్యాప్చర్ చేసి క్యాప్షన్ రూపంలో తన అభిప్రాయాలను వ్యక్త పరిచారు. మరి అసలు విషయం ఏమిటో ఇప్పుడు చూద్దాం. మెగా ప్రిన్స్ తో మెగా హీరో ముచ్చట్లు.. జూన్ నెల ప్రారంభం కావడంతో ఈ జూన్ నెల మరింత సంతోషంగా ఆనందంగా గడపాలి అంటూ తన కొడుకు వాయువ్ తేజ్ కొణిదెలతో గడిపిన క్షణాలను సోషల్ మీడియా వేదికగా షేర్ చేశారు. ముఖ్యంగా వరుణ్ తేజ్ పంచుకున్న ఫోటోలలో తన ఇంటి బాల్కనీలో తన కొడుకును ఒడిలో కూర్చోబెట్టుకొని సంతోషంగా కొడుకు వైపు చూస్తూ గడుపుతున్న ఆ ఆనందపు క్షణాలను అభిమానులతో పంచుకున్నారు. ముఖ్యంగా ఇందులో కోరమీసం, చింపిరి జుట్టుతో కొడుకును తదేకంగా చూస్తున్న ఫోటో అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంటుంది. మొత్తానికైతే మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ తన ప్రిన్స్ వాయువ్ తేజ్ తో కలిసి దిగిన ఫోటో ఇప్పుడు టాక్ ఆఫ్ ద ఇండస్ట్రీ గా మారిపోయింది. వరుణ్ తేజ్ కొరియన్ కనకరాజు సినిమా విశేషాలు.. వరుణ్ తేజ్ విషయానికి వస్తే.. గత కొంతకాలంగా సరైన సక్సెస్ కోసం ఎదురుచూస్తున్న వరుణ్ తేజ్ ప్రస్తుతం కొరియన్ కనకరాజు అనే సినిమాలో నటిస్తున్నారు. ఈ సినిమా హారర్ కామెడీ బ్యాక్ డ్రాప్ లో రాబోతోంది. ఒక విలక్షణమైన క్రాస్ కల్చరల్ ట్విస్ట్ తో రూపొందుతున్న ఈ సినిమా కథ ఇండియా, దక్షిణ కొరియా రెండింటిలోనూ చిత్రీకరిస్తున్నారు. ఇందులో వరుణ్ తేజ్ ఇప్పటివరకు తన కెరియర్లో పోషించని ఒక విభిన్నమైన పాత్రను పోషిస్తున్నట్లు సమాచారం. మేర్లపాక గాంధీ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి ఎస్. థమన్ సంగీతం అందిస్తున్నారు. యూవీ క్రియేషన్స్ ,ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్టైన్మెంట్ బ్యానర్లపై నిర్మితమవుతున్న ఈ సినిమాలో రితిక నాయక్ హీరోయిన్ గా సత్య కీలకపాత్ర పోషిస్తున్నారు. ఈ సినిమా నుండి ఇప్పటికే కంసహమ్మిడ అనే పాట లిరికల్ వీడియో ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంది. సిద్ శ్రీరామ్ పాడిన ఈ పాట శ్రోతలను విపరీతంగా అలరించింది. ఇక త్వరలోనే ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. సోదరి నిర్మాణంలో భరీ.. ఈ చిత్రంతో పాటు తన సోదరి మెగా డాటర్ నిహారిక కొణిదెల పింక్ ఎలిఫెంట్ పిక్చర్ బ్యానర్ పై నిర్మిస్తున్న భరీ అనే సినిమాలో కూడా నటిస్తున్నారు.

## రవితేజ 'ఇరుముడి' గ్లింప్స్ కి డేట్ వచ్చేసింది!

మాస్ మహారాజా రవితేజ నుంచి ఇప్పుడు రాబోతున్న అవైటెడ్ చిత్రమే 'ఇరుముడి'. దర్శకుడు శివ నిర్వాణ తెరకెక్కిస్తున్న ఈ చిత్రం మొదటి నుంచీ మంచి అంచనాలు సెట్ చేసుకుంది. ఒకప్పుడు రవితేజ సినిమాలు అంటే మొత్తం న్యూట్రల్ ఆడియెన్స్ ఎదురు చూసే రీతిలో మళ్ళీ ఈ సినిమాకి రిపీట్ అయ్యింది. ఇక ఇదే అంచనాలకి తగ్గట్టుగా మేకర్స్ కూడా వరుస అప్డేట్స్ అందిస్తూ వస్తున్నారు. అలా మేకర్స్ ఇపుడు లేటెస్ట్ గా అంతా ఎదురు చూస్తున్న గ్లింప్స్ కి ఇప్పుడు సాలిడ్ అప్డేట్ అందించారు. ఈ జూన్ 3న ఈ గ్లింప్స్ ని విడుదల చేస్తున్నట్టు ఓ క్లాస్ పోస్టర్ తో కన్ఫర్మ్ చేశారు. హార్ట్ ఆఫ్ ఇరుముడి అంటూ ఈ గ్లింప్స్ రానున్నట్టుగా ఒక ఎమోషనల్ టచ్ ని ఇవ్వడం విశేషం. మరి ఈ మూడో తారీఖున రానున్న గ్లింప్స్ ఎలాంటి రెస్పాన్స్ అందుకుంటుందో చూడాలి. ఇక ఈ చిత్రంలో ప్రియా భవాని శంకర్ హీరోయిన్ గా నటిస్తుండగా జీవి ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నాడు. అలాగే మైత్రి మూవీ మేకర్స్ నిర్మాణం వహిస్తున్న సంగతి తెలిసిందే.




## రిలీజ్ ముందు 'పెద్ది' కి అన్ని విధాలా లైన్ క్లియరైనట్టేనా?



రామ్ చరణ్ నటించిన -పెద్ది- సినిమా జూన్ 4 నుంచి థియేటర్లలో సందడి చేయనున్న సంగతి తెలిసిందే. రామ్ చరణ్ నటించిన 'పెద్ది' సినిమా జూన్ 4 నుంచి థియేటర్లలో సందడి చేయనున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా రిలీజ్ ముందు తెలంగాణ ఎగ్జిబిటర్లు పర్సంటేజీ విధానాన్ని తెరపైకి తేవడంతో దానిపై సినీపెద్దల సమక్షంలో చర్చా సమావేశాలు నిర్వహించిన సంగతి తెలిసిందే. మెగాస్టార్ చిరంజీవి, డిప్యూటి సీఎం పవన్ కల్యాణ్ దృష్టికి సమస్య వెళ్లింది. ఇక ఛాంబర్ ఒక కమిటీని వేసి సమస్యను పరిష్కరించేందుకు అధ్యయనం చేయాలని సూచించింది. ఈ కమిటీ నివేదిక జూన్ చివరిలోగా వస్తుంది. ఇలాంటి సమయంలో రిలీజ్‌కి వస్తున్న పెద్ద సినిమా 'పెద్ది' కి ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని ఎగ్జిబిటర్లను సినీపెద్దలు కోరారు. థియేటర్ల సమస్యను పరిష్కరించే దిశగా సహకారం అందిస్తామని ప్రామిస్ చేయడంతో ఎగ్జిబిటర్లు సానుకూలంగా స్పందించారు. ఇక ఈ ఇష్యూలో మెగాస్టార్ చిరంజీవి, పవన్ కల్యాణ్ లాంటి పెద్దల ప్రమేయం గురించి తెలిసిందే. ఆ ఇద్దరు పెద్దమనుషుల ప్రమేయంతో సమస్యకు పరిష్కారం లభించినట్టేనని అంతా భావించారు. అయితే పెద్ది రిలీజ్ ముందు కొన్ని చిన్నపాటి సమస్యల్ని మైత్రి సంస్థ పరిష్కరించుకోవాల్సి ఉందని సూచిస్తున్నారు. టికెట్ ధరపై పెంచిన 7.5 శాతం ధరను అద్దెతో పాటు ఎగ్జిబిటర్ కి నిర్మాత చెల్లించాల్సి ఉండగా.. దానిని తగ్గించుకుని వచ్చిన వసూళ్లను సర్దుతామని ఎగ్జిబిటర్లు అంటున్నారట. అయితే సినిమా రిలీజ్ అయిన మొదటి వారాంతం, తొలి వారం జనం థియేటర్లకు ఏవిధంగా వస్తారో తెలియదు కాబట్టి ఇది సరికాదని నిర్మాతలు అంటున్నారు. పంపిణీదారులు ప్రారంభ వసూళ్లను మొత్తం చెల్లించి షో ముగింపు వారంలో 7.5 శాతాన్ని తగ్గించుకోమని ఎగ్జిబిటర్ కి నిర్మాతలు సూచిస్తున్నారు. అయితే దీనిపై మైత్రి వాళ్లు సామరస్యంగా మాట్లాడుకుని పరిష్కరించుకోవాల్సి ఉంటుంది. అలాగే నైజాంలో ఓ ముప్పై పైగా థియేటర్లలో పెద్దిని సజావుగా రిలీజ్ చేయడానికి ఉన్న చిక్కుల్ని థియేటర్ల యాజమాన్యంతో సామరస్యంగా చర్చించాల్సి ఉంది. ప్రస్తుతం మైత్రి మూవీ మేకర్స్ -పెద్ది- సినిమాని ఈ ముప్పై థియేటర్లలోను సజావుగా రిలీజ్ చేయడానికి ఛాంబర్ పెద్దలు లేదా సినీపెద్దల సహకారం తీసుకుంటారని సమాచారం. అలాగే నిజామాబాద్ లోని నటరాజ్ థియేటర్ తో డీల్ కుదుర్చుకున్న మైత్రి మూవీ మేకర్స్ సంస్థ ఈ థియేటర్ పై నెలకొన్న సమస్యను ఈ సమయంలో ఎంతో సామరస్యంగా పరిష్కరించుకోవాల్సి ఉందని కూడా సూచిస్తున్నారు. ఏపీలో ప్రభుత్వ సహకారంతో -పెద్ది- టికెట్ ధరలు పెరిగినా.. ఇంకా తెలంగాణలో ప్రభుత్వం జీవో జారీ చేయలేదు. అందువల్ల నైజాంలో ఇంకా బుకింగులు ప్రారంభం కాలేదు. ఈ సోమవారం నాడు దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన తెలంగాణ ప్రభుత్వం నుంచి వచ్చే అవకాశం ఉందని అంటున్నారు. పెద్ది చిత్రానికి దేశవ్యాప్తంగా చరణ్ అండ్ టీమ్ భారీ ప్రమోషన్స్ చేసారు. అందువల్ల పాన్ ఇండియాలో భారీ వసూళ్లను సాధిస్తుందని అంచనా వేస్తున్నారు. నైజాంలోను ఎలాంటి సమస్యా లేకుండా -పెద్ది- విడుదలై భారీ వసూళ్లను సాధించాలని అభిమానులు, ట్రేడ్ వర్గాలు కోరుకుంటున్నారు.



Published & Owned by CHERUKU UPENDAR on behalf of HAMSA PUBLICATIONS,Pulblished at H.No:7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR,ABDULLAPURMET MANDAL,Hayanthnagar,Rangareddy District/Hyderabad City,Telangana-Pin:501505. Printed by RATNA GRAPHICS at H.No.2-3-703/7,Tirumala Nagar Colony,Police Lane,Amberpet, Hyderabad-500 013 Telangana.Editor: CHERUKU UPENDAR E-mail:prabhathasuryudueditor@gmail.com PRGI Reg No:TGTEL/25/A0555